## సమ్మర్ క్యాంపులను వినియోగించుకోవాలి

ధర్మపురి, మే 8: విద్యార్థులు సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి రాము సూచించారు. ధర్మపురి పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్లాసులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు వేసవి సెలవుల్లో ప్రభుత్వం ద్వారా ఎలాంటి ఫీజు లేకుండా ధర్మపురి జడ్పీ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో నిర్వహించే తరగతులతో విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపడడంతో పాటు నీతి కథలు, ఉన్నత చదువుల పట్ల అవగాహన, చిత్రలేఖనం, క్రీడానైపుణ్యం పెంపొందించడానికి ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావులపల్లి శ్రీనివాస్, సంజీవ్, స్వప్న, కాశెట్టి రమేశ్, సీఆర్పీ సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోళ్లు

సారంగాపూర్, మే 8: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని పది గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గురువారం వరకు 31475.60 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు సహకార సంఘం అధికారులు తెలిపారు. మండలంలోని నాయకపు గూడెంలో 6098 క్వింటాళ్లు, బట్టపల్లిలో 2960.40 క్వింటాళ్లు, పోతారంలో 3087.20 క్వింటాళ్లు, భీంరెడ్డి గూడెంలో 4044.80 క్వింటాళ్లు, మ్యాడారం తండాలో 5982 క్వింటాళ్లు, రంగపేటలో 3155 క్వింటాళ్లు, నాగునూర్‌లో 7028 క్వింటాళ్లు, లచ్చక్కపేటలో 5164 క్వింటాళ్లు, ధర్మనాయక్ తండాలో 9664 క్వింటాళ్లు, అర్పల్లిలో 7220 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఆయా సెంటర్లలో మొత్తం 31475.60 క్వింటాళ్లు తూకం వేసి మిల్లులకు తరలించినట్లు సహకార సంఘం సీఈవో శివకుమార్ తెలిపారు.

## రక్తదానం

మారుతీనగర్, మే 8: మెట్‌పల్లి పట్టణంలోని రాద్యా బ్లడ్ సెంటర్‌లో ప్రపంచ తలసేమియా దినోత్సవం సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసిన వంశీకి గురువారం బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు. ఇక్కడ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ఉదయ్‌కుమార్, యువజన సంఘం నాయకులున్నారు.

## ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

మారుతీనగర్, మే 8: మెట్‌పల్లి పట్టణంలోని శివ భక్త మార్కండేయ మందిర పునర్నిర్మాణానికి పోపా జిల్లా ఉపాధ్యక్షుడు మానాల రాజారం దంపతులు రూ. 25,116 పద్మశాలీ సంఘం పట్టణాధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం, ఆలయ కమిటీ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు సంకు ఆనంద్, గుంటుక గౌతమ్, కోశాధికారి భాస్కర్, గణేశ్, నరేశ్, హన్మాండ్లు, పోపా సభ్యులు మధుసూదన్, ఆడెపు రమణ, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా చందనోత్సవం

ధర్మపురి, మే 8: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నవరాత్రోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారిని చందనంతో అలంకరించి చందనోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి వారిని క్యూలైన్ల ద్వారా భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, దేవస్థానం పాలక మండలి చైర్మన్ జక్కు రవీందర్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ధర్మకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రామానికి బస్సు నడుపుతం


బస్సును ప్రారంభిస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కరీంనగర్–2 డిపో మేనేజర్ శ్రీనివాస్

పెగడపల్లి, మే 8: రవాణా సౌకర్యం ఉన్న ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు నడుపుతామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండలం రాంబద్రునిపల్లిలో కరీంనగర్ నుంచి ఎల్లాపూర్ ద్వారా పెగడపల్లికి వచ్చే ఆర్టీసీ బస్సును గురువారం ఆయన కరీంనగర్–2 డిపో మేనేజర్ శ్రీనివాస్‌తో కలిసి రాంబద్రునిపల్లిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు విప్ లక్ష్మణ్‌కుమార్ పోచమ్మ గుడి వద్ద నూతంగా వేసిన బోర్‌తో పాటు కొత్త రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాములుగౌడ్, వైస్ చైర్మన్ సత్తిరెడ్డి, నాయకులు అంజయ్య, శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, తిరుపతి, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన

పెగడపల్లి, మే 8: పెగడపల్లి మండలం ఎల్లాపూర్, దేవికొండ, నంచర్ల, నామాపూర్, రాజారాంపల్లి, రాంబద్రునిపల్లి, ల్యాగలమర్రిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ రవీందర్ గురువారం తనిఖీ చేశారు. అకాల వర్షాలు కురుస్తున్నందున తేమ శాతం వచ్చిన వడ్లను త్వరగా తూకం వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. తూకం వేసిన బస్తాలతో పాటు కేంద్రాల్లోని ధాన్యం తడువకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ తనూజారాణి పాల్గొన్నారు.

## పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

గొల్లపల్లి, మే 8: గొల్లపల్లిలో మహాత్మా జ్యోతి బాపూలే రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులకు గురువారం విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు. రూ. 17 కోట్లతో నిర్మించనున్న భవనం పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ వరధన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు నిషాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు భీమ సంతోష్, వైస్ చైర్మన్ రాజి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే, గొల్లపల్లిలోని సర్వే నంబర్ 735లో గల ప్రభుత్వ స్థలాన్ని విప్ లక్ష్మణ్‌కుమార్ ఆర్డీవో మధుసుదన్‌తో కలిసి పరిశీలించారు. స్థలానికి హద్దులు ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అలాగే, మినీ స్టేడియానికి కేటాయించిన స్థలాన్ని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, గొల్లపల్లి మోడల్ స్కూల్‌లో ఇంటర్, పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభినందించారు.

## క్రీడాకారులకు టీషర్టుల పంపిణీ

కొడిమ్యాల, మే 8: మండల కేంద్రంలోని హైస్కూల్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు తిర్మలాపూర్ మాజీ ఎంపీటీసీ మర్రిపెల్లి శంకర్ గురువారం టీషర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఏనుగు ఆదిరెడ్డి, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ సాక్షాత్ కార్యక్రమంపై అవగాహన

జగిత్యాల టౌన్, మే 8: నవభారత్ సాక్షాత్ కార్యక్రమంపై జిల్లాలోని సంబంధిత అధికారులకు వర్చువల్ ద్వారా అవగాహన కల్పించినట్లు జిల్లా విద్యాధికారి రాము తెలిపారు. జిల్లాలో నిరక్షరాస్యులు, మధ్యలో చదువు మానేసిన వారిని గుర్తించి వారికి సంబంధిత శిక్షకుల ద్వారా ఆయా కేంద్రాల్లో బోధన చేస్తూ రాయడం, చదవడం, అంకెలు గుర్తించేలా తర్ఫీదు ఇవ్వాలన్నారు. మధ్యలో చదువు మానేసిన వారిని గుర్తించి ఓపెన్ స్కూల్‌లో చేర్పించాలన్నారు. జడ్పీ సీఈవో గౌతంరెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో రఘువరన్, జిల్లా అడల్ట్ ఎడ్యుకేషన్ కో–ఆర్డినేటర్ ప్రతాపరావు, తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల: పట్టణంలో ర్యాలీ తీస్తున్న న్యాయవాదులు


మారుతీనగర్: మెట్‌పల్లిలో సంబురాలు జరుపుకొంటున్న గంగపుత్రులు

# ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై సంబురాలు

- పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేసిన ప్రజలు
- కోరుట్లలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

జగిత్యాల/కోరుట్ల, మే 8: పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ సైనికులు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ కోరుట్లలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు బైక్ ర్యాలీ తీశారు. కొత్త బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడి, పటాకులు కాల్చి, స్వీట్లు పంచి పెట్టి సంబురాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బైరి విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ కస్తూరి రమేశ్, జనరల్ సెక్రటరీ కొంపల్లి సురేశ్, స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ సుతారి నవీన్‌కుమార్, ఫసీయొద్దీన్, లైబ్రరీ సెక్రటరీ మర్రిపల్లి గంగాధర్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ రాసభక్తుల రాజశేఖర్, న్యాయవాదులు గండ్ర ప్రవీణ్‌కుమార్, తోకల రమేశ్, ఆడెపు వినోద్, గాంధారి శ్రీనివాస్, గోసికొండ సురేశ్, అల్లె రాము, బద్రి సృజన్, లావుడ్యా రాకేశ్, గణేశ్, వివేక్, శ్రీనివాస్, అనిల్, రాజు, రాజేందర్, రమేశ్, శివకుమార్ పాల్గొన్నారు. అలాగే, జగిత్యాలలోని ధరూర్ క్యాంపులో కాలనీవాసులు స్వీట్లు పంచిపెట్టి, పటాకులు కాల్చారు. ప్రపంచమే ఆశ్చర్యపోయేలా దాడులు చేసిన భారత సైన్యానికి అందరం అండగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధరూర్ క్యాంపు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్, మే 7: భారతదేశ ఆర్మీ సిందూర్ ఆపరేషన్ విజయవంతం చేసి ఉగ్రవాదులను మట్టుబెట్టినందున మెట్‌పల్లి పట్టణంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గురువారం సంబురాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం సభ్యులు తోపారపు నాగయ్య, చిన్నయ్య, మగ్గిడి సురేశ్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం: వర్షకొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో వేదికపై గురువులతో పూర్వ విద్యార్థులు


మల్లాపూర్: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో..

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఇబ్రహీంపట్నం, మే 8: మండలంలోని వర్షకొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో 2005–06 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళం గురువారం ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి, శాలువాలతో సత్కరించారు. తోటి స్నేహితురాలు జమున భర్త మృతి చెందగా చిన్న పాపతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండగా రూ.21,000 అందజేశారు. నాలుగేళ్ల క్రితం స్నేహితుడు రవీందర్, స్నేహితురాలు వేదమని మృతి చెందగా వారి చిన్నారుల పేరిట రూ.50,000 చొప్పున బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి బాండ్లు అందించారు. పాఠశాలకు బీరువా బహూకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లాపూర్, మే 8: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 1999–2000 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులంతా ఒక చోట కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాల ఆవరణలో స్టేజీ నిర్మాణానికి అప్పటి గురువులతో కలిసి భూమి పూజ చేశారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- బైక్ సైలెన్సర్ మార్చి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే చర్యలు
- ఎస్పీ అశోక్‌కుమార్
- 130 సైలెన్సర్లు ధ్వంసం

జగిత్యాల కలెక్టరేట్, మే 8: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ అశోక్‌కుమార్ సూచించారు. బైక్‌లకు కంపెనీ నుంచి వచ్చిన సైలెన్సర్లను మార్చి అధిక శబ్ధం చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని ఇటీవల జిల్లా పోలీసులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి పట్టుకున్నారు. 130 ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను తొలగించి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్‌కుమార్ మాట్లాడుతూ, నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్రవాహనాల సైలెన్సర్లను మార్చడం చట్టరీత్యా నేరమన్నారు. శబ్ధ కాలుష్యాన్ని నియంత్రణలో ఉంచడంతో పాటు ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధిక శబ్ధం చేసే ద్విచక్రవాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సైలెన్సర్లను వినియోగించే వాహనాలను సీజ్ చేస్తామని, డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫార్సు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఐటీ కోర్ ఇన్‌స్పెక్టర్ రఫీక్ ఖాన్, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


సైలెన్సర్లను ధ్వంసం చేస్తున్న రోడ్డు రోలర్, పర్యవేక్షిస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

## సజావుగా ధాన్యం కొనుగోళ్లు

జగిత్యాల, మే 8: జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా సహకార అధికారి సీహెచ్ మనోజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చల్‌గల్ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లుకు తరలించామని, రైతులకు ఎలాంటి నష్టం జరుగలేదని పేర్కొన్నారు. జిల్లాలో గన్నీ సంచుల కొరత లేదని తెలిపారు. ధాన్యం సేకరణలో జగిత్యాల జిల్లా రాష్ట్రంలోనే ఐదో స్థానంలో ఉన్నట్లు వివరించారు. కాగా, చల్‌గల్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిందని రైతులు ధర్నా చేపట్టగా, గురువారం పౌరసరఫరాల అధికారి జితేంద్రప్రసాద్ మార్కెట్ యార్డ్‌ను సందర్శించారు.


## వరద కాలువలో పడి ఒకరు మృతి

మల్యాల, మే 8: మండలంలోని సర్వాపూర్ గ్రామ శివారులో వరద కాలువలో పడి ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మల్యాల మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన గుర్రం నాగమల్లు బైక్ సర్వీసింగ్ చేసుకుంటూ వేములవాడలో నివాసం ఉంటున్నాడు. రెండు రోజుల క్రితం స్వగ్రామమైన సర్వాపూర్‌కు వచ్చాడు. కాగా, సైకిల్‌పై వరద కాలువ కట్టపై నుంచి వస్తుండగా మద్యం మత్తులో కాలువలో జారిపడినట్లు తెలిపారు. ఈత రాకపోవడంతో నీట మునిగి మృతిచెందినట్లు పేర్కొన్నారు. నాగమల్లు భార్య గుర్రం నాగలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చోరీకి యత్నించిన నిందితుల అరెస్ట్

మల్యాల, మే 8: మల్లాపూర్ మండలం సాతారం గ్రామానికి చెందిన ఓర్సు వనజ ఈ నెల 5న కొండగట్టుకు వచ్చారు. ఆంజనేయ స్వామిని దర్శనం చేసుకొని తిరిగి ఘాట్‌రోడ్ గుండా కిందికి దిగుతున్న క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఆమె మెడలోంచి బంగారు గొలుసు చోరీ చేసేందుకు యత్నించారు. వనజ కేకలు వేయడంతో పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మల్యాల పోలీసులు కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. ఈ క్రమంలో మల్యాల బ్లాక్ చౌరస్తాలో మల్యాల పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా ఓ కారు యూటర్న్ తీసుకోవడంతో అనుమానం వచ్చి పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. కారులో ఉన్న ఐదుగురిని అదుపులోకి తీసుకొని విచారించగా, మహిళ మెడలోని పుస్తెలతాడు చోరీ చేసేందుకు యత్నించింది తామేనని అంగీకరించారు. పట్టుబడిన వారిలో నలుగురు పురుషులు, ఒక మహిళ ఉండగా, అందులో ముగ్గురు మైనర్లు అని తెలిపారు. మిగతా ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపారు.

## బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ


బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి లక్ష్మీనరసింహారావు

మేడిపల్లి, మే 8: మేడిపల్లి మండలం తొంబర్‌రావుపేట గ్రామానికి చెందిన బద్దం రాజరెడ్డి, కట్లకుంట గ్రామానికి చెందిన బక్కశెట్టి రాజం, భీమారం మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన కూరపాటి రాజిరెడ్డి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను గురువారం బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహరావు పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ మిట్టిపెల్లి రమేశ్‌రెడ్డి, నాయకులు తిరుపతిరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, అజీత్‌రావు, దాస్, అహ్మద్, తదితరులున్నారు.

## పంటల సాగుపై రైతులకు అవగాహన

సారంగాపూర్, మే 8: బీర్‌పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా గురువారం పొలాస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతులకు పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు వివిధ రకాల పంటల సాగు, ఆధునీక పద్ధతులు, పంట నష్టపరిహారం, ఎరువుల వినియోగం, సాగునీటిని ఆదా చేయడం, పంట మార్పిడి పాటించడం, చెట్లను పెంచడం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పొలాస వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు డాక్టర్ సైదా నాయక్, శేషు, వ్యవసాయాధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష

జగిత్యాల, మే 8: జిల్లాలో 428 కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు చేపడుతున్నట్లు అదనపు కలెక్టర్ బీఎస్ లత తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయంలో గురువారం ఆమె యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లపై క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 428 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 26,557 రైతుల నుంచి 19,17,940 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెపారు. ఇందులో దొడ్డు రకం 1914790 క్వింటాళ్లు, సన్న రకం 3150 క్వింటాళ్లు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. 26557 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో ధాన్యం డబ్బులు రూ. 303.57 కోట్లు జమ చేశామన్నారు. పౌరసరఫరాల క్షేత్రస్థాయి సిబ్బంది రోజువారీగా వారి పరిధిలోని కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలతో పాటు రైస్‌మిల్లుల్లో హమాలీల కొరత లేకుండాల చూడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## అధ్యాపకుల ప్రచారం

కోరుట్ల, మే 8: ప్రభుత్వ కళాశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గౌసూర్ రహ్మాన్ అన్నారు. పట్టణంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. పిల్లలను ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని కోరారు. ఎస్ఎస్ఎస్ అధికారి గంగాప్రసాద్, అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్, నటరాజన్, హబీబ్, శ్రీనివాస్, మొయిజొద్దీన్ పాల్గొన్నారు.

## పంట మార్పిడితో అధిక దిగుబడి

కొడిమ్యాల, మే 8: రైతులు పంటల మార్పిడి చేస్తే అధిక దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయాధికారి భాస్కర్ సూచించారు. మండలంలోని పూడూర్ రైతు వేదికలో రైతు ముంగిట్ల శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించగా, ఆయన హాజరై మాట్లాడారు. పంటల మార్పిడి, ఎరువుల వాడకం, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రజినీదేవి, వేణురెడ్డి, ఏవో జ్యోతి, ఏఈవోలు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలు

గొల్లపల్లి/పెగడపల్లి, మే 8: గొల్లపల్లి మండలం మల్లన్నపేట్, శంకర్‌రావుపేట్ గ్రామాల్లో గురువారం పశువైద్యాధికారి, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 350 పశువులకు వైద్యాధికారులు టీకాలు వేశారు. టీకాల పంపిణీ కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేశ్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ రాజశ్రీ, సిబ్బంది నర్సయ్య, రవీందర్, శ్రీకాంత్, నిషాంత్, రమేశ్ పాల్గొన్నారు.

పెగడపల్లి, మే 8: పెగడపల్లి మండలం నందగిరిలో మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి హేమలత, మాజీ వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, పశువైద్య సిబ్బంది మతిన్, జానీపాషా, రైతు సంఘం నాయకులు మల్లేశం, మైపాల్‌రెడ్డి, జగన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, రాజురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల, మే 8: జగిత్యాల మండలం బాలపెల్లి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వాసుపావని, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్, లైవ్ స్టాక్ అసిస్టెంట్లు గంగాధర్, విశాల్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## రత్నాలపల్లెలో శివాజీ విగ్రహావిష్కరణ

మేడిపల్లి, మే 8: భీమారం మండలం రాజలింగంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రత్నాలపల్లెలో గురువారం శివాజీ విగ్రహాన్ని గ్రామస్తులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గాజోజి చారి, నీరటి మల్లేశం, నాయకులు తిరుపతి, పులి రమేశ్, రమేశ్, నగేశ్, గంగాధర్, మహేశ్, మధు, లింగమూర్తి పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వృద్ధుడి మృతి

మెట్‌పల్లి, మే 8: పట్టణంలోని సాయిరాం కాలనీలో గురువారం సాయంత్రం సుమారు 60 సంవత్సరాల వయస్సు కలిగిన వృద్ధుడు చనిపోయి ఉన్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. వృద్ధుడి వివరాలు తెలియదని, ఎవరికైనా అతని వివరాలు తెలిసినట్లైతే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## పాతకక్షలతో కత్తితో దాడి

కోరుట్ల రూరల్, మే 8: జోగన్‌పల్లి గ్రామంలో పాతకక్షలతో ఒకరిపై కత్తితో దాడి చేయగా తీవ్రగాయాలైన ఘటన గురువారం జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నల్ల నవీన్, ముక్కెర గంగారెడ్డి మధ్య గతంలో పాతకక్షలున్నాయి. ఈ క్రమంలో గురువారం గ్రామంలోని ఓ హోటల్ వద్ద ఇరువురు తారసపడ్డారు. దీంతో మాటా మాటా పెరిగి పాతకక్షలను దృష్టిలో పెట్టుకొని నల్ల నవీన్ ముక్కెర గంగారెడ్డిపై కత్తితో దాడి చేయగా గాయాలయ్యాయి. గంగారెడ్డిని చికిత్స నిమిత్తం జగిత్యాల ఏరియా దవాఖానకు తరలించారు. గంగారెడ్డి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ప్రొఫెసర్‌పై చర్యలు తీసుకోవాలి

జగిత్యాల, మే 8: ఆపరేషన్ సిందూర్‌ను అవమానించేలా ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసిన కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాతపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని భారత సురక్ష సమితి నాయకులు గురువారం జగిత్యాల టౌన్ సీఐ వేణుగోపాల్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుప్పాల సత్యనారాయణ, సింగం గంగాధర్, అక్కినపెల్లి కాశీనాథం, చిట్ల గంగాధర్, బొందుకూరి శ్రీనివాస్, బాలన్న, రామచంద్రం, గంగాధర్ పాల్గొన్నారు.

## హోటల్ యజమాని ఔదార్యం

- ఘటనా స్థలంలో దొరికిన నగదు అప్పగింత
- క్షతగాత్రుడిని అంబులెన్స్‌లో దవాఖానకు తరలింపు



నగదు అందజేస్తున్న హోటల్ యజమాని సమీరొద్దీన్

జగిత్యాల, మే 8: జిల్లా కేంద్రంలోని చల్‌గల్ మామిడి మార్కెట్ సమీపంలో ఎస్ఎన్ఎస్ హోటల్ ఎదుట బుధవారం తెల్లవారుజామున 4 గంటలకు ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంతో డివైడర్‌ను ఢీకొని పడిపోయాడు. గమనించిన హోటల్ యజమాని సమీరొద్దీన్ ఆజాద్ 108 సిబ్బందికి సమాచారం ఇచ్చారు. అంబులెన్స్ రాగానే స్వయంగా ఎక్కించి దవాఖానకు తరలించి ఔదార్యం చాటుకున్నాడు. అనంతరం డివైడర్ల మధ్యలో కనిపించిన ఓ కవర్‌లో ఉన్న రూ. లక్షా 50 వేల నగదును గాయపడిన వ్యక్తి మిత్రుడు సోను రాజ్ పుత్ (జమ్మూ కశ్మీర్)కు సంబంధించినవి గుర్తించి వారిని పిలిపించి తిరిగి ఇచ్చాడు. కాగా, సమీర్‌ను పట్టణవాసులు అభినందించారు.

## పంటలు దెబ్బ తిన్న రైతులను ఆదుకోవాలి


వర్షానికి నేలవాలిన వరిని పరిశీలిస్తున్న అధికారులు

సారంగాపూర్, మే 8: అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కొల్ముల రమణ కోరారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతినగా వ్యవసాయాధికారులు పరిశీలించి వివరాలు నమోదు చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో నష్టపోయిన పంటల వివరాలను పక్కాగా నమోదు చేసి ప్రభుత్వానికి నివేదించాలని అధికారులను కోరారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 40 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నేరెల్ల సుమన్ గౌడ్, నాయకులు మెరుగు రాజేశం, సుధాకర్, సురేశ్, మల్లేశ్, శ్రీనివాస్, బొద్దుల పుల్లయ్య, రాజన్న, రైతులు పాల్గొన్నారు.

## న్యాయవాది మృతికి సంతాపం


ప్రభాకర్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి, మే 8: మెట్‌పల్లి పట్టణానికి చెందిన న్యాయవాది గోరుమంతుల ప్రభాకర్ (42) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ప్రభాకర్ మృతికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ప్రభాకర్ భౌతికకాయాన్ని ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, హైకోర్టు న్యాయవాదులు కొమిరెడ్డి కరమ్, విజయ్ ఆజాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కంతి మోహన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు లింబాద్రి, న్యాయవాదులు, నాయకులు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ


మురళి గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

పెగడపల్లి, మే 8: మండల కేంద్రానికి చెందిన పోస్ట్‌మాన్ గుర్రం మురళిగౌడ్, ల్యాగలమర్రికి చెందిన హన్మండ్ల వికాస్ రెడ్డి ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాలను గురువారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నేత వోరుగంటి రమణారావు, మండల నాయకులు లోక మల్లారెడ్డి, మాదారపు కరుణాకర్ రావు, ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, గాజుల గంగాధర్, ఉమ్మెంతుల భాస్కర్‌రెడ్డి, కోరుకంటి రాజేశ్వర్‌రావు, గుర్రాల లింగారెడ్డి, గోలి సంజీవరెడ్డి, లక్ష్మీనారాయణ, గోపాల్‌రెడ్డి, అంజి గౌడ్, జితేందర్, పద్మ, గంగవ్వ తదితరులున్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి

కథలాపూర్, మే 8: కథలాపూర్ మండలం రాజారాం తండాలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు ట్రాన్స్‌కో ఎస్ఈ సాలీయానాయక్‌కు గురువారం వినతిపత్రం ఇచ్చారు. చింతకుంట గ్రామం నుంచి రాజారాం తండా వరకు ప్రత్యేకంగా 11 కేవీ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్ వద్ద ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే చోటుకు మార్చాలన్నారు. పలు వాడల్లో కొత్త స్తంభాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు. నాయకులు తిరుపతినాయక్, ప్రకాశ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి నెట్‌బాల్ పోటీలు

రాయికల్, మే 8: పట్టణంలోని వివేకవర్ధిని హైస్కూల్ మైదానంలో 4వ జిల్లా స్థాయి సబ్‌జూనియర్ బాల, బాలికల నెట్‌బాల్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ ఖయ్యూం, మున్సిపల్ కమిషనర్ మనోహర్, నెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ గౌతమ్, సౌమ్యరెడ్డి, మల్లీశ్వరి, నవీన్, భీమేష్, యశ్వంత్, సుమంత్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.